# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 362 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.07.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేడు హెూంశాఖ కీలక సమావేశం!



**న్యూ ఢిల్లీ నివాస్ న్యూస్ మే 6**

కేంద్ర హెూంశాఖ ఇవాళ ఉదయం 10:45 నుండి 12 గంటల వరకు కీలక సమా వేశం నిర్వహించనుంది. పాకిస్తాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలోని 244 జిల్లాల్లో పౌర రక్షణ సన్నాహాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, పౌర రక్షణ శాఖల అధిపతులతో కేంద్ర హెూంశాఖ వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించనుంది. హెూంశాఖ కార్యదర్శి, సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొననున్నారు.


## సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు సీఆర్డీఏ అథారిటీ సమావేశం



**అమరావతి నివాస్ న్యూస్ మే6**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన ఈ రోజు సాయంత్రం 4 గంటలకు 47వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరగనుంది. ఈ భేటీకి మంత్రులు నారాయణ పయ్యావుల కేశవ్ సీఆర్డీఏ కమిషనర్, ఇతర అధికారు లు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.. రాజధాని పరిధిలో చేపట్టాల్సిన మరికొన్ని పనులకు అనుమతి ఇవ్వనుంది సీఆర్డీఏ అథారిటీ. ఇప్పటికే రూ.49,154 వేల కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ అథారిటీ అనుమతి ఇచ్చిన విషయం విదితమే కాగా. ఇప్పుడు మరో 15,757 కోట్ల రూపాయల విలువైన పనులకూ ఆమోదం తెలిపే అవకాశం ఉంది,మొత్తంగా రాజధాని అమరావతిలో రూ"64,912 కోట్ల పను లను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది దీంతో ఈరోజు భేటీ కీలకంగా మారింది.

## సమాచార కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి



K. RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
Sri G.Chandrashekar Reddy, I.F.S.,
State Chief Information Commissioner, Telangana.
The Commissioner of Printing, Stationery & Stores Purchase, Telangana.Hyderabad( to cause publication of the order in the Telangana Extraordinary Gazette and to furnish 1000 copies to this Department)
The Secretary, Telangana State Information Commission, Samachara Hakku Bhavan,Door.No.5-4-399, Housing Board Building, Mozam-Jahi- Market,Hyderabad.
All District Collectors.
The Principal Secretary to Governor, Raj Bhavan, Hyderabad.
All Departments of Secretariat.
All Heads of Departments.
The Commissioner, Information and Public Relations, Telangana, Hyderabad.
The Accountant General, Telangana, Hyderabad.
The Pay and Accounts Officer, Hyderabad.
The Director of Treasuries and Accounts, Telangana, Hyderabad.

P.T.O.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 6**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా జి.చంద్రశేఖర్ రెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

## ఆదివాసీలు, దళితుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ ని విన్నవించిన ఆదివాసి అడవి బిడ్డ మంత్రి సీతక్క.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 6**

అడుగు వర్గాల జాతుల అభివృద్ధి కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా, పెన్ను పక్కకు పెట్టి గన్ను పట్టిన విప్లవ యోధురాలు సీతక్క నేడు గన్ను పక్కకు పెట్టి జనజీవన స్రవంతిలో పెన్ను పట్టి రాజ్యాంగబద్ధమైన హెూదాలో ఉ ంటూ ప్రజాసేవ కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి అదిలాబాద్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ కి మంత్రి సీతక్క ఆదివాసీలు దళితుల అభ్యున్నతికి తమరు చొరవ తీసుకోవాలని రిక్వెస్ట్ చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా అని దళితులు, ఆదివాసులు ఎక్కువ మంది జీవిస్తున్న ఈ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు లేకవపోవడం వల్ల పేదరికం ఉందని సీతక్క అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో పలు అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన సీతక్క రోడ్ల అనుసందానం అభివృద్ధికి కీలకమని అందువల్ల ఎలాంటి వివక్ష లేకుండా



రోడ్ల అనుసంధానం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అటవీ అనుమతులు లేకపోవడంతో చాలా అటవీ ప్రాంత పల్లెలకు రోడ్ల కనెక్టివిటీలో జాప్యం జరుగుతోందని అందువల్ల వీటికి త్వరగా అనుమతులు వచ్చేలా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## హరీష్ రావుకు పొగ బీఆర్ఎస్ లో సెగ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 6**

తెలంగాణ రాజకీయాలలో పేలనున్న బాంబు కేసీఆర్ రాజకీయవారసత్వం కోసం కేటీఆర్, కవిత పోటీ అన్నాచెల్లెళ్ల పోరులో హరీష్ ను దూరం పెడుతున్న అధినేత నిప్పు లేకుండా పొగ రాదు అంటారు. ఇప్పుడు బీఆర్ఎస్ విషయంలో వినవస్తున్న వార్తలు కూడా అలాంటివేనా? బీఆర్ఎస్ లో త్వరలోనే నిట్టనిలువుగా చీలక ఏర్పడనుందా? మరీ ముఖ్యంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ అధినేత హరీష్ రావు విషయంలో వినవస్తున్న కథనాలు బీఆర్ఎస్ లో ముసలాన్ని సచిస్తున్నాయా? ఇన్నాళ్లూ నివురు గప్పిన చందంగా ఉన్న పార్టీలోని విభేదాలు ఇప్పుడు బహిర్గతం కానున్నాయా? అంటే ఔననే సమాధానమే వస్తోంది. మరీ ముఖ్యంగా ఇన్నాళ్లూ బీఆర్ఎస్ కు సన్నిహితంగా ఉన్న మీడియా వర్గాల నుంచే ఇటువంటి లీకులు రావడంతో అందరూ నిప్పు లేకుండా పొగరాదు.. బీఆర్ఎస్ లో ఏదో జరుగుతోంది అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ విషయమేంటంటే.. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి పాతికేళ్లయిన సందర్భంగా వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభ వేదికగా పార్టీ అధినేత కేసీఆర్ తన రాజకీయ వారసుడు కేటీఆరే అని పార్టీ నేతలకు, క్యాడర్ కు పరోక్షంగా చాటారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బహిరంగ సభ వేదికపై ఏర్పాటు చేసిన బ్యానర్లలో తన ఫొటోయే కాకుండా కేటీఆర్ ఫొటో కూడా ప్రముఖంగా ఉంచడం ద్వారా తన రాజకీయ వారసుడు, పార్టీ భవిష్యత్ అధ్యక్షుడు కేటీఆర్ అని చాటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. ఇప్పటి వరకూ కేటీఆర్ పాల్గొన్న సభలలో మాత్రమే కేసీఆర్ తో పాటు కేటీఆర్ చిత్రాలూ ప్రముఖంగా ఉండేవి. కేసీఆర్ పాల్గొన్న సభలో అయితే వేదికపై ఎందరున్నా బ్యానర్లలో కేసీఆర్ ఫొటో మాత్రమే ఉండేది. తొలి సారిగా వరంగల్ సభలో మాత్రమే కేసీఆర్, కేటీఆర్ లకు సమప్రాధాన్యత నిస్తూ బ్యానర్లు, ఫొటోలు వెలిశాయి. ఇక్కడ ప్రముఖంగా చెప్పుకోవలసిందేమిటంటే.. మొత్తం సభా వేదిక, ప్రాంగణంలో ఎక్కడా హరీష్ రావు ప్రాధాన్యత, ప్రాముఖ్యత లేకుండా పోయింది. ఆఖరికి సంత మీడియాలో కూడా హరీష్ రావు ప్రాధాన్యత బాగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలోనే గత కొన్ని రోజులుగా హరీష్ సెంట్రిక్ గా పార్టీలో చీలిక అంటూ లీకుల మీద లీకులు వస్తున్నాయి. సోషల్ మీడియాలో అయితే హరీష్ రావు సొంతగా పార్టీ ఏర్పాటు చేయనున్నారనీ, దాని పేరు టీఆర్ఎస్ అనీ పెద్ద ఎత్తున పోస్టులు కనిపిస్తున్నాయి. అంతే కాకుండా ఒక మధ్యవర్తి ద్వారా హరీష్ రావు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితో భేటీ అయ్యారనీ, త్వరలో ఆయన సైకిలెక్కే చాన్స్ ఉందనీ సోషల్ మీడియాలో ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. కేవలం



తెలుగుదేశం గూటికి చేరడమే కాకుండా.. ఆ పార్టీ తెలంగాణ సారథిగా పగ్గాలు అందుకుని..వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా అత్యంత కీలకమైన, ప్రధానమైన పాత్ర పోషించనున్నారన్న చర్చ కూడా జరుగుతోంది. వాస్తవానికి టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచీ కూడా కేసీఆర్ వెన్నంటి ఉండి.. పార్టీ నిర్మాణంలో, తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక పాత్రపోషించి, కేసీఆర్ రాజకీయ వారసుడిగా గుర్తింపు పొందినది హరీష్ రావే. అయితే తెలంగాణ ఉద్యమం జోరందుకున్న తరువాత విదేశాల నుంచి కేటీఆర్ వచ్చిన తరువాత పరిస్థితిలో మార్పు వచ్చింది. మెల్లిమెల్లిగా హరీష్ రావు ప్రాధాన్యత పార్టీలో తగ్గడం మొదలైంది. ఉద్దేశ పూర్వకంగా హరీష్ రావును పక్కన పెట్టే ప్రయత్నం స్వయంగా కేసీఆర్ చేశారని పార్టీ వర్గాలే చెబుతూ వస్తున్నాయి. ముఖ్యంగా రెండో సారి బీఆర్ఎస్ విజయం సాధించిన తరువాత ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో తొలుత హరీష్ రావుకు స్థానం కూడా అభించలేదు. ఇవన్నీ హరీష్ రావును పక్కన పెట్టి, ఆయన ప్రాధాన్యత తగ్గించడానికి ఒక ప్రణాళిక మేరకు జరిగిన ప్రయత్నంగా పార్టీ వర్గాలే చెబుతూ వస్తున్నాయి. సరే ఇక ఇప్పుడు హరీష్ రావును పూర్తిగా పక్కన పెట్టేసి కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడానికి రంగం సిద్ధమైందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే హరీష్ రావు బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పనున్నారనీ, హరీష్ రావు పార్టీని వీడితే ఆయనతో పాటు పెద్ద సంఖ్యలో కేడర్, ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నాయకులూ కూడా నడుస్తారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. త్వరలో కేసీఆర్ అమెరికా వెళ్లనున్నారు. కేసీఆర్ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో పార్టీలో కీలక పరిణామాలు సంభవించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. చూడాలి ఈ సారి కూడా అదిగో పులి అంటే ఇదిగో తోక అన్న చందంగా హరీష్ పార్టీ మార్పు వ్యవహారం ప్రచారానికే పరిమితమౌతుందా? లేక కేసీఆర్ కు ఝలక్ ఇస్తూ నిజంగానే పార్టీ వీడి హరీష్ తన దారి తాను చూసుకుంటారా..






## రేపటి నుంచి దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోన్న కేంద్రం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 6**

పహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్–పాకిస్థాన్ సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హెూం శాఖ దేశవ్యాప్తంగా 259 ప్రాంతాల్లో మే 7న మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోంది. 50 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ డ్రిల్స్ పౌరులకు సంక్షోభ సమయంలో రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తాయి. కార్గిల్ యుద్ధంలో సరిహద్దు రాష్ట్రాలకే పరిమితమైన డ్రిల్స్, ఈసారి దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో జరుగుతున్నాయి. ఎయిర్ రైడ్ సైరన్లు, బ్లాకౌట్, తరలింపు ప్రణాళికలు పరీక్షించబడతాయి.

## రైతులకు గుడ్ న్యూస్ నాణ్యమైన విత్తనాల పంపిణీకి ముహూర్తం ఫిక్స్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 6**

రైతులకు గుడ్ న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జూన్ 2వ తేదీ నుంచి 'నాణ్యమైన విత్తనాల పంపిణీ' కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 వేల గ్రామాలలో అమలు చేయనుంది. ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎస్ఏయూ) సమన్వయంతో నిర్వహిస్తోంది. ఈ పథకంలో భాగంగా వరి, కంది, పెసర, మినుము, జొన్న




వంటి పంటలకు సంబంధించిన 2500 నుంచి 3000 క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను దాదాపు 40 వేల మంది రైతులకు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం రైతులకు ఉత్తమ నాణ్యత కలిగిన విత్తనాలను అందించడం ద్వారా వ్యవసాయ ఉ త్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడానికి గట్టి పునాది వేయనుంది. ఈ పథకం రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోంది.

# 700 మంది రైతులు గంటల పాటు రాస్తారోకో

**రోడ్డుపై బఠాయించిన మొక్కజొన్న రైతులు**
**ప్రగతి భవన్ ముట్టడి చేస్తాం.**
**ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..**
**ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసిన మొక్కజొన్న రైతులు..**
**నష్టపరిహారం అందకుండా ఆర్గనైజర్లే అడ్డుకుంటున్నారని మండిపాటు.**
**ఆర్గనైజర్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..**
**చనిపోయిన రైతు కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా చెల్లించచాలి.**
**జి ఎస్పీ, గిరిజన సంఘం మద్దతు..**
**దశలు వారీగా ఉద్యమిస్తామని ప్రకటన..**





**వాజేడు మండలం నివాస్ న్యూస్ మే 6**

బహుళజాతి మొక్కజొన్న కంపెనీలు చేసిన మోసానికి కుదేలైన రైతులు నష్టపరిహారం కోసం డెబ్బై రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పూసూరు బ్రిడ్జి వద్ద ఏడువందల మంది మొక్క జొన్న రైతులు జాతీయ రహదారి పైన సుమారు రెండు గంటల పాటు భైఠయించారు. నష్టపోయిన రైతులకు ఇస్తాన్నన్న నష్టపరిహారం ఇవ్వకుండా ఆర్గనైజర్లు, కంపెనీ ఉద్యోగులు అడ్డుపడుతున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. డెబ్బై రోజుల నుండీ ఏజెన్సీ రైతులు ఆందోళన చేస్తూ ఉంటే నష్టపరిహారం ఇస్తామని తాత్సరం చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ కమిషన్ చైర్మన్ కొందండ రెడ్డి ముందు హైటేక్, సింజెంట, మొన్సెంట, బెయర్ కంపెనీల ఆర్గనైజర్లు, కంపెనీల ఉద్యోగులు రైతులకు అణా పైసా కూడా పెట్టుబడి ఇవ్వలేదని చెప్పినరాని అన్నారు. కలెక్టర్ దివాకరా టి ఎస్ ఆర్గనైజర్లకు మనీ ల్యాండరింగ్ నోటీసులు ఇస్తే ఏ ఒక్క రైతుకు అప్పులు ఇవ్వలేదని వివరణ ఇచ్చారని అన్నారు. నష్టపరిహారం చెల్లిస్తానని ఆర్గనైజర్లు, కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్లు ఒప్పుకుని కలెక్టర్ ముందు సంతకాలు పెట్టినరాని తెలిపారు. సుమారు పదిహేను కోట్ల రూపాయలు చెల్లించనున్నట్లు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఎకరం సాగు చేసిన రైతు పైన డెబ్బై వేల రూపాయలు పెట్టుబడి పెట్టినట్టు హైటెక్ కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ ఒక తప్పుడు నివేదిక కలెక్టర్ కు సమర్పించినట్టు వివరించారు. కానీ వాస్తవానికి బ్యాంక్ ఖాతా నుండీ ఒక్కో ఎకరానికి రైతుకు ఆర్గనైజర్ చెల్లించింది ఇరవై నుండీ ముప్పై వేల రూపాయలని రైతుల బ్యాంక్ ఖాతాలను పరిశీలించడం ద్వారా కలెక్టర్ గుర్తించరాని ఆయన పేర్కొన్నారు. ఆర్గనైజర్లు జిల్లా కలెక్టర్ ని, వ్యవసాయ అధికారులను రాజకీయ ఒత్తిడులకు గురి చేసి వాళ్ళపని వారు చేసుకోకుండా అడ్డు పడుతున్నారని అన్నారు. ఏ బి సి గ్రేడ్లు రద్దు చేసి అందరికి ఒకే గ్రేడ్ ఇచ్చి ఎకరానికి ఎనభై ఐదు వేల రూపాయలు కంపెనీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కంపెనీ ఆర్గనైజర్ల పైన బలమైన కేసులు పెట్టక పోవడం కారణంగానే బయట ఉండి అధికారులను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పైన రైతులు నమ్మకం పెట్టుకొని ఉన్నారని అన్నారు. కంపెనీ ఆర్గనైజర్ల దుశ్చర్యల తో రైతుల ఆశలు ఆడిఆశలు అయ్యాయని రైతులు వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ప్రాజెక్ట్ అధికారిని చిత్త మిశ్రా రావాలని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రెండు గంటలైనా అధికారులు ఎవరు రాకపోవడం తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని లేవాలని పోలీస్ అధికారులు సి ఐ బండారి కుమార్, వాజేడు, వెంకటాపురం ఎస్సై లు కొప్పుల తిరుపతి రావు రైతులను బలవంతంగా లేపే ప్రయత్నం చేశారు. రైతులు ఎమ్మెల్యే వచ్చేదాకా లేసేది లేదన్నారు. చివరికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చరవాణి ద్వారా రైతులతో మాట్లాడినారు. వారం రోజుల్లో రైతులకు నష్టపరిహారం చెల్లించక పొతే త్వరలోనే ప్రగతి భవన్ ని ముట్టడి చేస్తాని హెచ్చరించారు. రేపు వెంకటాపురం వస్తానని వచ్చిన తర్వాత రైతులతో అన్ని విషయాలు మాట్లాడి నష్టపరిహారం అందేలాగా చూస్తానని హామీ ఇవ్వడం తో రైతులు ధర్నా విరమించారు. జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, గిరిజన సంఘం నాయకులు జెజ్జరీ దామోదర్ మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామని తెలిపారు. ఏ ఎన్ ఎస్ నాయకులు మోడెం నాగరాజు, కుంజ మహేష్, రైతు నాయకులు పాయం రాంబాబు, నాగుల ప్రవీణ్, చేలే రాజేష్, జాడి ఈశ్వర్, సాంబ మూర్తి,రైతులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం చేసిన అప్పులు తప్పుల గురించి ప్రజలకు తెలియాలి కదా? మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 6**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల అప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మీడియాతో మంత్రి చీట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రం లో పాలన చేతకాక పోతే దిగిపోవాలని అంటున్నారు. మరి పెహల్గం వైఫల్యంకి ఎవరు దిగిపోవాలి, మోడీ దిగిపో వాలని,మేము అన్నామా!బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు మాట్లాడా రు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసు కుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే%౫% కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసు కున్నారని. వాళ్లు తిరగకుం డా రెంట్ కట్టారని చెప్పారు. సీఎం ఆవేదనతో మాట్లా డటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పు కొచ్చారు.ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి మాట్లాడారు సీఎం. చిన్నా భిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లా డారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి డబ్బులు లేవు అనే ఆవేదన సీఎం లో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉ న్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నా రు" వాళ్లు చేసే తప్పుల గురించి మాట్లాడటం లేదు అని మంత్రి శ్రీధర్ బాబు వాక్యానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దివాళ తీయించింది కెసిఆర్ కాదా?అని ఆయన ప్రశ్నించారు.దాని నుంచి బయట పడేసే పనిలో మేమున్నామని, మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. "సెక్రటేరియట్ హెూం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చు కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. గత ప్రభుత్వం చేసిన దివాలా ఈ వ్యవస్థ గురించి ప్రజలకు తెలియాలి అని చెప్పారు. అప్పుల గురించి ప్రజలకు తెలియాలి కదా?చెప్పకపోతే ఎలా?రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్ ఇవ్వలేక.. కేసీఆర్ ఉ ద్యోగుల పదవి కాలాన్ని పెంచారు. కానీ మేము యువతకు ఉ ద్యోగాలు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిం చారు. మావోయిస్టుల తో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దు అనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

# సింగరేణి వైద్యశాలల్లో మందుల కొరత నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి, చిల్డ్రన్ స్పెషలిస్ట్ లను నియమించాలి

**కొత్తగూడెంలో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు సీఎం ఓ సానుకూల స్పందన పట్ల హర్షం**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ మే 6**

సింగరేణి వైద్యశాలల్లో మందుల కొరత నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి, చిల్డ్రన్ స్పెషలిస్ట్ లను నియమించాలనీ కోరుతూ కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎమ్ఓ) డాక్టర్ రామాపోగు కిరణ్ రాజ్ కుమార్ కి మంగళవారం ఉదయం ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వైద్యశాలలో మందుల కొరతకు సంబంధించి వార్తలు వస్తున్నాయనీ నూతన డైరెక్టర్లు మరియు చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా కొత్తవారు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టడం మందుల కొరత నివారణకు మందుల కొనుగోలుకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవటంలో జాప్యం జరుగు తోందని ఫలితంగా సింగరేణి వైద్యశాలలో మరో పది,పదిహేను రోజులలో మందుల కొరత రానున్నదని కార్మికుల్లో ప్రచారం జరుగుతోందని ఇది నిజమని నమ్మే విధంగా దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి సింగరేణి ఆసుపత్రి ఫార్మసీ లో వైద్యులు రాసిన విధంగా నెల రోజులకు కోటా ఇవ్వవలసి ఉ ండగా పదిహేను రోజులకు మాత్రమే ఇస్తున్నారనీ. ఇదే విటమి ప్రశ్నిస్తే మందుల కొరత ఉన్నదని సమాధానం చెబుతున్నారనీ దయచేసి సింగరేణి ఉద్యోగుల సంక్షేమం మరియు వైద్య సేవలకు సంబంధించి మందుల కొరత నివారణకు సత్వరమే తగు చర్యలు చేపట్టాలని కోరినట్లు ఆయన తెలిపారు అదేవిధంగా సింగరేణిలో చిల్డ్రన్ స్పెషలిస్టుల కొరత ఉందని నవతరం ఉద్యోగులు నియామక నేపథ్యంలో చిల్డ్రన్ స్పెషలిస్టులను వెంటనే నియమించాలని కోరగా సీఎంఓ కూడా సానుకూలంగా స్పందించారని అంత పెద్ద అధికారి అయ్యుండి ఎదుటివారి చెప్పేది ముందు వినటం వారు సంతృప్తి చెందే విధంగా సమాధానం ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా సీఎంఓగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకి శుభాకాంక్షలు తెలిపానని వారి హయాంలో సింగరేణి ఉద్యోగులకు మరింత మెరుగైన వైద్య సౌకర్యం అందుతుందని ఆయన ఆకాంక్షించారు.

# రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్యాబినెట్ సమావేశం

**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 06**

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 11 గంటల కు కేంద్ర క్యాబినెట్ కీలక సమావేశం జరగనుంది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షత ఈ సమావేశం జరుగబోతోంది. పాకిస్తాన్‌పై సైనిక చర్య తీసుకుంటారనే ఊహాగానాల నడుమ ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇప్పటికే, త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఏ అజిత్ ధోవల్‌తో ప్రధాని మోడీ కీలక సమావే శాలు నిర్వహించారు. మరోవైపు భారత్ వరస ఆంక్షలతో పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. క్యాబినెట్ సమావేశంలో భారత్, పాక్ ఉద్రిక్తత కీలకం కాబోతోంది. రేపటి సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటార నేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే, బుధవారం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌కి కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా 259 ప్రదేశాల్లో మాక్ డ్రిల్స్ జరగబోతున్నాయి. యుద్ధం వస్తే ప్రజలు తమని తాము ఎలా కాపాడుకోవాలనే దానిపై ఈ డ్రిల్స్ జరుగుతున్నాయి.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత వరసగా సమావేశాలతో కేంద్రం బిజీగా ఉంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాలతో ప్రధాని కీలక చర్చలు నిర్వహించారు. త్రివిధ దళాలతో ఇటీవల జరిగిన సమావేశంలో సైన్యానికి ప్రధాని పూర్తి స్వేచ్ఛనిచ్చా రు. ఈ నేపథ్యంలో రేపు జరిగే క్యాబినెట్ సమావే శంలో పాకిస్తాన్ టార్గెట్‌గా కీలక నిర్ణయాలు ఉండబో తున్నట్లు తెలుస్తోంది..



# ఓబుళాపురం మైనింగ్ కేసులో తుది తీర్పు ఇచ్చిన నాంపల్లి సీబీఐ కోర్టు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే6**

సబితా ఇంద్రారెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ కృపానందలను నిర్దోషులుగా తేల్చిన సీబీఐ కోర్టు గాలి జనార్ధన్ రెడ్డిని దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు

A1. శ్రీనివాస్ రెడ్డి
A2. గాలి జనార్దన్ రెడ్డి
A3. రాజగోపాల్
A4. ఓబులాపురం మైనింగ్ కంపెనీ
A7. అలీఖాన్.. ఈ ఐదుగురికి శిక్ష ఖరారు

# తీరు మార్చుకోని పాక్ వరుసగా 12వ రోజు కూడా కాల్పులు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 6**

భారత్–పాక్ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్తత కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్న పాకిస్థాన్ కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ, అక్నూర్ సెక్టార్లలో పాక్ కాల్పులు పాక్ కవ్వింపు చర్యలకు సమర్థవంతంగా బదులిచ్చినట్టు ఇండియన్ ఆర్మీ వెల్లడి

# వెంకటాపురం సబ్ జైలు పునః ప్రారంభం చేయాలి

## పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి మే 6**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న సబ్ జైలు పునః ప్రారంభించాలని, ముద్దాయిలకు అందుబాటులోకి తేవాలంటూ సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో నూగూరు తాలూక పరిధిలో శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలు, రిమాండ్‌లో ఉన్న ముద్దాయిలకు ఈ జైలు ఎంతో ఉ పయోగకరంగా ఉండేదని, వారి కుటుంబ సభ్యులకు ములాఖాత్ సౌకర్యం ఉండేదని ఆయన పేర్కొన్నారు. వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో నేర కేసుల విచారణకు సంబంధించి జ్యుడీషియల్ రిమాండ్ ఖైదీలను ఇందులో ఉ ంచేవారని, స్థానికంగా జైలు ఉండడం వల్ల అనేక లాజిస్టిక్ సమస్యలు తప్పేవని వివరించారు. అయితే గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతల దృష్ట్యా మెరుపు దాడులు జరిగే అవకాశం ఉందన్న నివేదికల ఆధారంగా ఈ జైలును మూసివేశారని, ప్రస్తుతం ఇది శిధిలావస్థకు చేరిందని తెలిపారు.

ఇప్పటికీ పోలీస్ వ్యవస్థ, కేంద్ర సి.ఆర్.పి.ఎఫ్

బలగాలు పటిష్ఠంగా ఉండటంతో, సబ్ జైలు భద్రత ప్రభుత్వానికి పెద్ద సవాలుగా ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లాలో సబ్ జైలు అందుబాటులో లేకపోవడం వల్ల ఖైదీలు, ముద్దాయిలను దూర జిల్లాలకు తరలిస్తున్నారని, దీంతో ములాఖాత్ కోసం కుటుంబ సభ్యులు తీవ్రంగా ఖర్చులు భరించి, ప్రయాస పడుతున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం సబ్ జైలును తిరిగి ప్రారంభించాలన్న డిమాండ్‌తో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు వినతి పత్రాలు పంపినట్టు తెలిపారు. అలాగే, ఏటూరు నాగారం లో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని, దాంతో నూగూరు, వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం, మంగపేట, తాడ్వాయి ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా కోర్టు భవనాన్ని అన్ని ఆధునిక సదుపాయాలతో, టెక్నాలజీ ఆధారంగా తీర్చిదిద్దాలని, వర్చువల్ మోడ్ ద్వారా విచారణలు చేపట్టి తీర్పులు త్వరగా వెల్లడించే విధంగా చర్యలు తీసుకోవాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# శంకర్‌విలాస్ బ్రిడ్జికి నేడు శంకుస్థాపన

గుంటూరు :**నివాస్ న్యూస్ ప్రతినిధి** గుంటూరులో చారిత్రక నిర్మాణంగా ఉన్న శంకర్ విలాస్ ఆర్‌వోబి నిర్మాణానికి బుధవారం స్థానిక ఎసి కళాశాల వద్ద శంకుస్థాపన జరగనుంది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర మంత్రులు బిసి జనార్ధన్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. రూ.98 కోట్లతో ఎసి కళాశాల నుంచి అరండల్‌పేట 9 లైను వరకు బ్రిడ్జి నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి నిర్మాణం 1958లో నిర్మించారు. 65 ఏళ్ల తరువాత పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం సేతు బంధన్ పథకం ద్వారా రూ.98 కోట్లు నిధులు కేటాయించింది. నాలుగు లైన్ల వెడల్పుతో మొత్తం 930 మీటర్ల పొడవుతో నిర్మాణానికి డిపిఆర్ సిద్ధం చేశారు. బ్రిడ్జికి ఇరు వైపులా 23 అడుగుల చొప్పున సర్వీసు రోడ్డుకు అనుమతి ఇవ్వనున్నారు. బ్రాడీపేట 4 వ లైను, అరండల్‌పేట 5వ లైను, ప్రభుత్వ ఆస్పత్రి వద్ద మాత్రమే అండర్‌పాస్‌కు అనుమతి ఇవ్వనున్నారు. బ్రిడ్జి నిర్మాణం 9 మీటర్ల ఎత్తులో జరగనుంది. అయితే ఈ బ్రిడ్జి నిర్మాణంపై పలు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు అభ్యంతరాలు తెలిపినా ప్రజా ప్రతినిధులు,అధికారులు పలు మార్పులకు అంగీకరించలేదు. లాడ్జి సెంటరు నుంచి హిందూ కళాశాల వరకు ఐకానిక్ బ్రిడ్జి ప్రతిపాదన 2017లో చేశారని, దీనిని పరిశీలించాలని ప్రజాసంఘాల జెఎసి మొరపెట్టుకున్నా ప్రజా ప్రతినిధులు,అధికారులు ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదు. ఈ ప్రాజెక్టు మొత్తం 120 అడుగుల రోడ్డు విస్తీర్ణంలో ప్లాను చేశారు. 70 అడుగుల వెడల్పుతో 930 మీటర్ల నిడివితో బ్రిడ్జిని నిర్మించబోతున్నారు. 70 అడుగుల బ్రిడ్జితో రెండు వైపుల ఐదు అడుగుల చొప్పున మొత్తం పది అడుగులు ఫుట్‌పాత్‌లు రానున్నాయి. మొత్తంగా 60 అడుగుల వెడల్పుతో నాలుగు లైన్ల బ్రిడ్జినిర్మాణం జరగనుంది. ఎర్త్‌వాల్‌తో కట్టే బ్రిడ్జి కనుక అండర్ పాస్‌లు ఇచ్చిన ప్రాంతం మినహా మిగతా ప్రాంతమంతా రవాణాకు ఆటంకమేనని చెబుతున్నారు.

# మోగనున్న సమ్మె సైరన్ ... తెలంగాణలో రేపటి నుంచి ఆర్టీసీ సమ్మె

## ప్రభుత్వానికి జనవరి 27నే సమ్మె నోటీసు అందజేత సమ్మె లో పాల్గొననున్న 40,600 మంది ఉద్యోగులు

హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 06

తెలంగాణ ఆర్టీసీలో రేపటి నుండి సమ్మె ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వానికి తమ డిమాండ్లపై స్పందించకపోవడాన్ని నిరసిస్తూ, టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ సమ్మెకు సిద్ధమైంది. నేడు అర్ధరాత్రివరకు చర్చలకు ప్రభుత్వం ఆహ్వానించకపోతే, రేపు ఉదయం నుంచి సమ్మె మొదలవుతుందని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో బాగ్‌లింగంపల్లిలోని కళాభవన్ నుండి బస్ భవన్ వరకు కార్మికులు కవాతు నిర్వహించారు. ఈ కవాతులో యాజమాన్య వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు బస్ భవన్ వద్ద జరిగిన సభలో నేతలు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ముఖ్యంగా.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

వేతన సవరణలు చేయాలి

కార్మిక సంఘాలను పునరుద్ధరించాలి

కొత్త బస్సులు కొనుగోలు చేయాలి

రోజుకు 16 గంటలపాటు పనిచేయడం వల్ల ఉద్యోగులు అనారోగ్యానికి



గురవుతున్నారని, ఎలక్ట్రిక్ బస్సులు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కూడా కోరారు.

జనవరి 27నే సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదన్నారు. చర్చలకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం స్పందించకపోతే 40,600 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటారని హెచ్చరించారు.

# బహుళ జాతీయ కంపెనీల బోగస్ విత్తనాలతో మోసం

ములుగు జిల్లా ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ మే 6:

వివరాలు:

మొక్కజొన్న విత్తనాల పేరుతో బహుళ జాతీయ కంపెనీలు దళారీలు, రైతులను తీవ్రంగా మోసం చేసిన ఘోర విషయం వెలుగులోకి వచ్చింది. విత్తనాల సరఫరా చేసిన కంపెనీలు ఒక్కో ఎకరాకు రూ. 10 లక్షల ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ పొందుతూ, రైతులకు కేవలం రూ. 90,000 మాత్రమే చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ దగ్గర వాగ్దానం చేసి, రైతులను మోసం చేసే ఒక కుట్రగా రైతు సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

ఏప్రిల్ 5న చిరుతపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఎస్.సి-ఎస్.టి జాతీయ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ స్పష్టం చేసిన ప్రకారం "రైతులకు అప్పు ఇచ్చామని చెబుతూ, దొంగ లెక్కలు చూపించి వారిని మోసం చేయడం జరిగుతోంది. అయితే, రైతులకు ఎలాంటి అప్పు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు," అని తెలియజేశారు.

సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ – "రైతులకు న్యాయం జరగాలంటే హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేయాలి. బహుళ జాతీయ కంపెనీలు విత్తనాల మోసంతో భారీ మొత్తాల ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ చేసుకుని రైతులకు చిల్లర రీతిలో నష్టపరిహారం ఇవ్వడం. సిగ్గుచేటు. గతంలోనూ సుప్రీంకోర్టు నకిలీ విత్తనాలపై ఘాటుగా స్పందించి, రైతులకు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలనే తీర్పు ఇచ్చిన విషయం మరవరాదు," అని హెచ్చరించారు.

ఇక ఈ మోసాన్ని కప్పిపుచ్చే ప్రయత్నంలో ఉన్న కొన్ని జిల్లా అధికారులు, యంత్రాంగంతో కుమ్మక్కై రైతులకు కేవలం రూ. 5,000 – రూ. 10,000 మాత్రమే చెల్లించే ప్రయత్నాల్లో ఉన్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై నష్టపరిహారం కోరుతూ ,సి.బి.ఐ ఈ.డి విచారణ కోరుతూ




పిటిషన్ దాఖలు చేసినట్లు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి ని కోరుతూ. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఈ వ్యవహారం ప్రభుత్వం, జాతీయ కంపెనీలు మరియు జిల్లా యంత్రాంగం కలిసి సాగిస్తున్న రైతు ద్రోహాన్ని వెల్లడిస్తోంది. రైతులకు పూర్తి నష్టపరిహారం అందించే వరకు ఈ పోరాటం కొనసాగిస్తామని రైతు సంఘాలు స్పష్టం చేశాయి.

# జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన కేకే రాజు కి అభినందనలు





గాజువాక, నివాస్ న్యూస్, మే 6:

జీవీఎంసీ నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కేకే రాజు మర్యాదపూర్వకంగా గాజువాక తొలి శాసనసభ్యులు వెంకట రామయ్య వారి స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించారు ఆయన ఈనెల తొమ్మిదో తారీఖున రాజు తీసుకుని ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం ఇచ్చారు ఆయనకు రావడం ఆనందాయకమని కొత్తగా నియమితులైన జిల్లా అధ్యక్షులు చింతలపూడి వెంకట రామయ్య సాల్వాతో సత్కరించి కృతజ్ఞతల తెలియజేశారు సీనియర్ నాయకులు మాట్లాడుతూ మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని అలాగే మన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్మకానికి మారుపేరని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో నిలిచిన వ్యక్తులను మర్చిపోకుండా గుర్తించి వారికి ఉన్న స్థానంలో నిలబడతారని మరిన్ని పదవులు ఇచ్చే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న, పార్టీ సీనియర్ నాయకులు ఈల్లపు రాము జిల్లా కార్యదర్శి ప్రగడ వేణు బాబు, వార్డ్ ప్రధాన కార్యదర్శి ముద్దపు దామోదర్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దుగ్గపు దానప్పలు, సీనియర్ నాయకులు బోండా గోవిందరాజులు, సబ్బవరపు ఈశ్వరరావు, దాసరి అప్పుడు, కర్రి నాగేశ్వరరావు, జరిపోతుల ఆదినారాయణ,గుంట్ల శ్రీను, ప్రగడ శంకర్రావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి సెంటర్ లో మొదలైన హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 6

హైదరాబాద్ నగరంలో మరోసారి హైడ్రా అధికా రులు భారీ కూల్చివేతలు చేపట్టారు. ఈ సారి గచ్చి బౌలిలో సంధ్య కన్వెన్షన్ సెంటర్ మినీ హాల్, ఫుడ్ కోర్ట్‌ను కూల్చివేస్తున్నారు. ఉదయం నుంచి మూడు భారీ హిటాచ్ బుల్డోజర్లతో కూల్చివేతలు ప్రారంభమ య్యాయి. ఈ కూల్చివేతలు పోలీసుల బందోబస్తు మధ్య జరగడం గమనార్హం. పోలీసులు ప్రతి దశలో కఠినంగా వ్యవహ రిస్తూ, ఎవరినీ ప్రాంగణం లోకి అనుమతించకుండా గౌరవప్రదంగా కూల్చివేత లు కొనసాగించారు. అధికారులు ఈ కూల్చివే తలను చేస్తున్న సమ యంలో సదరు ప్రదేశంలో ఎటువంటి అవాంతరాలు జరగకుండా చూస్తూ, ఉన్న తాధికారులు ముందుకు వెళ్లారు. ఈ కూల్చివేతలు కొన్ని జానపదంగా ఉన్న శాసనాల, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతున్నాయి. సంబంధిత ప్రాంతంలో ఉన్న అనేక వ్యాపారాలు, ప్రాపర్టీలు ఈ కూల్చివేతకు గురయ్యాయి, దీంతో అక్క డ ఉన్న వ్యాపారుల నుండి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ కూల్చివే తలు ప్రాంతంలో సందే హాలను కూడా రేపా యి, ఎందుకంటే గతంలో కూడా హైడ్రా




అధికారులు ఇలాంటి చర్యలను చేపట్టిన సందర్భాలు ఉన్నాయి. ప్రజలు, వ్యాపారులు, స్థానిక నాయకులు ఈ విధంగా చట్టబద్ధంగా తీసుకున్న చర్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇక, గచ్చిబౌలిలో ఈ కూల్చివేతలు కొన సాగితే మరిన్ని ప్రదేశాలు కూడా ఈ తరహాలో కూల్చివేతలకు గురయ్యే అవకాశం ఉంది.

# ట్రంప్ సుంకాలతో సామాన్యులు విలవిల

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ తన సన్నిహిత మిత్రుడు, టెస్లా అధినేత ఎలన్ మస్క్‌తో కలిసి తీసుకుంటున్న వినాశకర నిర్ణయాలతో ఆ దేశ ప్రజానీకం సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విదేశీ ఉత్పత్తులపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల అమెరికన్ల ఖర్చులు అమాంతంగా పెరిగిపోతున్నాయి. సామాన్య ప్రజలను, వ్యాపారస్తులను, స్టాక్ మార్కెట్లను సైతం టారిఫ్‌లు బెంబేలెత్తిస్తున్నాయి. ఈ అనాలోచిత సుంకాల కారణంగా అమెరికాలోని సాధారణ ప్రజల కుటుంబాలపై ఒక్కో కుంటుంపై సగటున ఏడాదికి రూ. 3.3 లక్షలు చొప్పున అదనంగా భారం పడనుంది. ఈ మేరకు పలు సంస్థలు అంచనాలు వేశాయి. న్యూయార్క్‌కు చెందిన డెమోక్రాట్ నేత, అమెరికా సెనెట్ మైనారిటీ నేత చుక్ షుమర్ మాట్లాడుతూ, సుంకాల వల్ల ప్రజల ఖర్చులు పెరుగుతాయని ట్రంప్ ఎన్నడూ ఓటర్లకు పూర్తిగా వివరించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ టారిఫ్‌లతో అమెరికన్ల ఖర్చులు పెరుగుతాయని, సగటున ఏడాదికి నాలుగు వేల డాలర్లు (దాదాపు రూ. 3.3 లక్షలు) చొప్పున ఒక్కో కుటుంబంపై అదనంగా భారం పడుతుందని ఆయన వాపోయారు. రాజకీయ సైద్ధాంతికంగా వేర్వేరు భావజాలాలు కలిగిన ఐదు గ్రూపులు యాలే బడ్జెట్ ల్యాబ్, అమెరికన్ యాక్షన్ ఫోరం, ట్యాక్స్ ఫౌండేషన్, అర్బన్ ఇన్‌స్టిట్యూట్ బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూషన్ ట్యాక్స్ పాలసీ సెంటర్‌బీ సిఎన్ఎన్ వార్తా సంస్థ ఈ అంచనాలను వెల్లడించాయి. అయితే ఇవన్నీ కూడా కెనడా, మెక్సికో సహా వివిధ దేశాలపై సగటను 10 శాతం టారిఫ్‌లను పెంచుతూ ఈ ఏడాది ఏప్రిల్ 2న ట్రంప్ చేసిన ప్రకటనల ప్రభావాన్ని అనుసరించి లెక్కగట్టిన అంచనాలు. దేశాల వారీగా ట్రంప్ ప్రకటించిన అధిక టారిఫ్‌ల ప్రభావాన్ని ఈ అంచనాల్లో లెక్కలోకి తీసుకోలేదు. అవి కూడా కలిపితే అమెరికన్లు భారీ మూల్యమే చెల్లించుకోవాల్సివుంటుందని ఐదు గ్రూపులు హెచ్చరించాయి. ఈ ఐదు సంస్థలు




అదనపు భారంపై వేసిన అంచనాలు ఏడాదికి 3,100 నుండి 4,900 డాలర్లు వరకు వున్నాయి. వీటి సగటును తీసుకుంటే షుమర్ చెప్పిన 4 వేల డాలర్లు వుంటుంది. ఇక ఐదవ గ్రూపు అంచనా అయితే 1243 డాలర్లు మేరకు అదనపు భారం వుంటుందని పేర్కొంది. ఈ టారిఫ్‌లు దేశ ఆర్థిక వ్యవస్థలో ఏ మేరకు చొచ్చుకుపోతాయనే అంశంపై వివిధ గ్రూపులు వివిధ రకాలుగా అంచనాలు వేశాయి. దాన్ని బట్టే వ్యయం అంచనాలు కూడా వున్నాయి. ఏప్రిల్ 2కు ముందు ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రాతిపదికనే ఈ అంచనాలు వేశారు. అంటే అన్ని దేశాల ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు, చైనా ఉత్పత్తులపై మాత్రం 145 శాతం టారిఫ్‌లు వుంటాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వాటి ఆధారంగానే ఈ గ్రూపులు అంచనా వేశాయి. ప్రధానంగా తక్కువ ఆదాయ కుటుంబాలు బాగా దెబ్బతింటాయని విశ్లేషణల్లో వెల్లడైంది. అలాగే జీవన నాణ్యత కూడా దెబ్బతింటుందని, ప్రజలు ఖర్చును భరించేలక నాసిరకం ఉత్పత్తుల వైపే మొగ్గు చూపుతారని భావిస్తున్నారు.

# ఉగ్రదాడులపై మోడీకి ముందే సమాచారం

నివాస్ న్యూస్ ప్రతినిధి

రాంచి : జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడులకు పాల్పడే ప్రమాదముందని నిఘా సంస్థలు ముందుగానే హెచ్చరించినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ప్రత్యేకించి పహల్గాం దాడికి సంబంధించి ప్రధాని మోడీకి నిఘా వర్గాలు ముందే హెచ్చరించాయని, ఆయన స్వీయ పర్యటను వాయిదా వేసుకున్నారే మినహా ప్రజల భద్రతను పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బీహార్ ప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో రాంచిలో నిర్వహించిన 'సంవిధాన్ బచావో' సభలో ఖర్గే ప్రసంగించారు. ఉగ్ర దాడులు జరుగుతాయని నిఘా వర్గాల సమాచారముందన్న కథనాలను ప్రస్తావించిన ఖర్గే..ముందుగానే సమాచారం ఉన్నప్పుడు భద్రతను పటిష్టం చేస్తూ ముందస్తు చర్యలు ఎందుకు



తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. పహల్గాం దాడికి మూడు రోజులు ముందుగా నిఘా వర్గాల సమాచారం వచ్చినందునే ప్రధాని మోడీ తన కాశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే పేర్కొన్నారు. మోడీని ఉద్దేశించి ఆయన వరుస ప్రశ్నలు సంధించారు. 'మీకు (మోడీ) ముందుగానే పరిస్థితి గురించి సమాచారం తెలిసినట్లైతే, అదే విషయాన్ని మీ నిఘా బృందానికి, భద్రతా వర్గాలకు, కాశ్మీర్ పోలీసులకు, బిఎస్ఎఫ్ బృందాలకు ఎందుకు తెలియచేయలేదు. ప్రజల భద్రతకు హామీ ఎందుకు కల్పించలేదు." అని ఖర్గే ప్రశ్నించారు. భద్రతా వైఫల్యం వుందని అఖిల పక్ష సమావేశంలో మోడీ సర్కార్ అంగీకరించిందని, ఈ దాడిలో కోల్పోయిన ప్రాణాలకు కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఏప్రిల్ 19న కాత్రా నుండి శ్రీనగర్‌కు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని మోడీ ప్రారంభించాల్సి వుంది. ఒక పౌరుడిగా తాను, పాకిస్తాన్‌పై ప్రభుత్వం చేసే పోరాటానికి మద్దతునిస్తానని ఖర్గే చెప్పారు. అయితే ప్రజల ప్రాణాల గురించి ప్రభుత్వానికి పట్టడంలేదని విమర్శించారు.

# బీహార్‌లో ఏకతాటిపైకి ప్రతిపక్షాలు

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ బ్యూరో : బీహార్‌లో ఎన్‌డిఎను ఓడించడానికి ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వస్తున్నాయి. ఈ దిశగా ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి తెలిపారు. పాట్నాలో మహాఘట్బంధన్ సమన్వయ కమిటీ కన్వీనర్, ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్‌తో మంగళవారం సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ దావలే, బీహార్ రాష్ట్ర కార్యదర్శి లాలన్ చౌదరి, కేంద్ర కమిటీ సభ్యుడు అవధేష్ కుమార్, అసెంబ్లీలో సిపిఎం శాసనసభా పక్షనేత అజరు కుమార్‌తో కలిసి ఎంఎ బేబీ భేటీ అయ్యారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, శాసన ఎన్నికల గురించి సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంఎ బేబి మాట్లాడుతూ మహాఘట్‌బంధన్‌ను బలోపేతం చేయడానికి వామపక్షాల కృషి కొనసాగుతుందని చెప్పారు. సమన్వయంతో కూడిన ప్రతిపక్ష వ్యూహం అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. బీహార్‌లో ప్రభుత్వ మార్పు అనివార్యమని పేర్కొన్నారు. బిజెపి, సంఘ్ పరివార్ ప్రోత్సహిస్తున్న మతతత్వాన్ని ఓడించడానికి అన్ని లౌకిక పార్టీలు ఐక్యంగా పోరాడాలని సూచించారు. ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్ని ప్రతిపక్ష పార్టీలు మద్దతుగా నిలవడంతో ప్రతిపక్షాల ఐక్యత, సంకల్పం స్పష్టమైందన్నారు. తేజస్వి యాదవ్ మాట్లాడుతూ బీహార్‌లో మహాఘట్‌బంధన్ సామరస్యంగా ముందుకు సాగుతోందన్నారు. సీట్ల చర్చలు పురోగమిస్తున్నాయని



చెప్పారు. బీహార్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగడంపై ప్రజలకు ఆసక్తి లేదని తేజస్వి అన్నారు.

భోగేంద్ర యాదవ్ విగ్రహావిష్కరణ

ఈ బేటీకి ముందు మధుబని జిల్లా హుస్సేన్‌పూర్ గ్రామంలో సిపిఎం నాయకులు భోగేంద్ర యాదవ్ విగ్రహాన్ని ఎంఎ బేబి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో బేబి మాట్లాడుతూ మధుబని జిల్లాలో వామపక్షాల నేతృత్వంలో పోరాటాల అద్భుతమైన వారసత్వాన్ని ప్రస్తావించారు.

# 'అంగన్‌వాడీ'ల్లో పాఠశాల సంసిద్ధత ఉత్సవం

నివాస్ న్యూస్ ప్రతినిధి

యర్రగొండపాలెం : విద్య ప్రారంభానికి ముందుగా చిన్నారుల్లో ఆసక్తి, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన పాఠశాల సంసిద్ధత ఉత్సవం యర్రగొండపాలెం పట్టణంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈవో ఆంజనేయులు, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎం పద్మావతి, జిల్లా ఐటీసీ ప్రథమ్ కో-ఆర్డినేటర్ ఎస్ వెంకట్రావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా చైతన్యాన్ని గ్రామస్థాయిలో విస్తరించేందుకు పట్టణమంతా విద్యా స్ఫూర్తిని కలిగించే ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగానే తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా సమాచారం ఇచ్చి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పూర్తిచేసిన చిన్నారులు తమ తల్లిదండ్రుల సమక్షంలో రిజిస్ట్రేషన్ స్టాల్ వద్ద తమ వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం సమగ్ర అభివృద్ధి స్టాల్ వద్ద చిన్నారుల అభ్యాస నైపుణ్యాలను



పరిశీలిస్తూ, వారు భవిష్యత్ విద్య కోసం సిద్ధంగా ఉన్నారా అన్న దానిపై సమగ్రంగా సమీక్ష చేశారు. కాగా కౌన్సెలింగ్ స్టాల్ ద్వారా తల్లిదండ్రులకు వారి పిల్లల బలాలు, మెరుగుపరచవలసిన ప్రాంతాలపై వివరమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంఈవో ఆంజనేయులు, సిడిపిఓ పద్మావతి పిల్లలు ప్రథమ తరగతిలో చేరే ముందు వారు ఎటువంటి విషయాలను నేర్చుకోవాలి, దానికోసం తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు, విధానాలు గురించి స్పష్టంగా వివరించారు.

# అమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులకు అభినందనలు



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 6 :అమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికైన చింతపల్లి అజయ్ కుమార్, ఎలమంచిలి సత్యనారాయణ,కు సీనియర్ న్యాయవాది కటికదల సత్యనారాయణ,పెయ్యల సత్యనారాయణ,దాకారపు చిరంజీవిరావు,పోతుల సుభాష్ చంద్రబోస్,బుడితి రమణ,గుర్రాల రాంబాబు, కోలా త్రిమూర్తులు తదితరులు సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు.

# అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన పి గన్నవరం వైయస్సార్సీపి కోఆర్డినేటర్



అయినవిల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి మే 6 :డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు, పి గన్నవరం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరా రావు ఆధ్వర్యంలో మంగళవారం గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు దెబ్బ తిన్న ధాన్యం రాశులను, పంటలను పరిశీలించి, రైతులకు మనోధైర్యం ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కల్పించింది .ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ,ఎంపీటీసీలు,,గుత్తుల నాగబాబు, చల్లాబత్తుల శ్రీను,మట్టపర్తి రామారావు, మేడిశెట్టి శ్రీను, కడలి భూపతి, తోరం గౌతమ్,కుసుమ రమణ, రెడ్డి గనిరాజు,చేట్ల రామారావు, కడలి వెంకటరమణ, పితాని పండు, కాకిలేటి శ్రీను, పినిపే బుజ్జి,పల్లి ఈశ్వరరావు,చామకుర గణపతి, గన్నవరపు వెంకటరావు,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన గౌతు వారి ముద్దుల బిడ్డ-చల్లా వారి కోడలు శ్రీమంతం.



ఆలమూరునివాస్ న్యూస్ ప్రతినిధిమే 06. ప్రముఖ పారిశ్రామిక వేత గౌతు సుబ్రహ్మణ్యం(నాగు) ముద్దుల కుమార్తె,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు కోడలు ఆశ శ్రీమంతం కత్తిపూడిలోని వారి స్వగృహం నందు సోమవారం చల్లా వారి,గౌతు వారి ఇరు కుటుంబ సభ్యులతో, బందుమిత్రులు,శ్రేయోభిలాషుల మధ్య ఎంతో భారీ ఎత్తున ఘనంగా జరిగింది. బంధుమిత్రులు వచ్చి వారందరు పండంటి బిడ్డ పుట్టాలని ఆమెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తణుకు వేదనిధి బ్యాంకు చైర్మన్ గడుగోయల వివేకానంద స్వామి దంపతులు,మణితేజ దంపతులు,చల్లా నానాజీ దంపతులు,చల్లా లక్ష్మిభూషణం దంపతులు,శిరిగినీడి ఆదినారాయణ దంపతులుమరియు బందుమిత్రులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిది.



భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామానికి చెందిన కందుల అర్జునమ్మ,ఓలేరు గ్రామానికి చెందిన ముమ్మలనేని మల్లికార్జునరావు,రాచూరు గ్రామానికి చెందిన చిలకా సామ్రాజ్యం,భట్టిప్రోలు గ్రామానికి చెందిన అడిగోపుల విజయ మారుతి మణి, ఐలవరం గ్రామానికి చెందిన జొన్నాదుల హేమలత ప్రైవేట్ఆస్పత్రులలో అనారోగ్యంతో చికిత్సలు చేఇంచు కున్నారు. చికిత్స కోసం అయినహొ బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం ఆర్ ఎఫ్ కార్యాలయానికిహొపంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో కందుల అర్జునమ్మ కు 41,886 లురూ ముమ్మలనేని మల్లికార్జునరావు కు రూ 40,095 లుచిలకా సామ్రాజ్యం కు రూ 37,878 లు అడిగోపుల విజయ మారుతి మణికి రూ 25,000 లు జొన్నాదుల హేమలత కు రూ 20,000 లు మొత్తం రూ 1,64,859 లు మంజూరు చేసి ఉన్నారు. హొ మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకుహొ చెక్కు రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు మంగళవారం అందించారు.

# పక్షవాతంతో బాధపడుతున్న బాధితుడు కు ఆర్థికసహాయం చేసీ అండగా నిలిచిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి మే 06 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం చింతలపాలెం గ్రామమునకు చెందిన గురునాధం సీనయ్య ఇటీవల పక్షవాతం బారినపడ్డారు. రెక్కడితే కానీ డొక్కాడని సీనయ్య కుటుంబమును చూసి చలించిపోయిన ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి సుధీర్ బాబు వెంటేనే ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకుని వెళ్లి వారీ కుటుంబానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరిన వెంటనే, వారి కుటుంబ పరిస్థితిని అడిగితెలుసుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మానవతాదృక్పదం తో వారికి పింఛను వచ్చేవిదంగా కృషి చేస్తానని మాట ఇచ్చి,10వేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది ఈ కార్యక్రమము లో ఉప్పుటూరి విజయకుమార్, ఉప్పుటూరి మల్లికార్జున, దేవరపల్లి మాల్యాద్రి, రావూరు విష్ణువర్ధన్, మన్నం రాఘవులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కుమార్తె పుట్టినరోజు సందర్భంగా సంయుక్తలోని పిల్లలకు విందు భోజనం ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధిమే 6 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి పట్టణం ఇందిరా నగర్ నివాసులు మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు రేవతి దంపతుల కుమార్తె చిన్నారి గంధం.పూర్ణాంజని పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాత గంధం ప్రసన్నాంజనేయులు గారు, బాలు క్రియేషన్స్ నిర్వాహకులు బాలు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని విద్యార్థులకు భోజనం పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు గంధం ప్రసన్నాంజనేయులు – రేవతి దంపతుల సంయుక్త సేవా సంస్థను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ సంస్థ సభ్యులుగా ఉంటూ పేదలకు అనేక రకాలైన సేవలందిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఎంతో మందికి తన రక్తం ద్వారా ప్రాణ దానం చేశారని తెలిపారు. దీనిలో భాగంగానే నేడు వారి కుమార్తె చిన్నారి గంధం.పూర్ణాంజని పుట్టినరోజుని పురస్కరించుకుని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి గంధం పూర్ణాంజనికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు చిన్నారికి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు

# ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు.




ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 06. ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఎంపీడీవో ఏ రాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం స్థానిక ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమండ్రికి చెందిన శ్రీ భాను తేజస్ మల్టీ స్పెషాలిటీస్ హాస్పిటల్, రేవతి హాస్పిటల్, డాక్టర్ మోహన్ డయాబెటిక్ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, రమా దంత వైద్యశాల వంటి పలు హాస్పటల్లకు చెందిన వైద్యులు పాల్గొని పలు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో షుగర్,బిపి, ఉదరము,ఎముకలు, కంటికి సంబంధించిన వైద్య సేవలు అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. పలు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లోని సుమారు 152 మంది ఉద్యోగులు పాల్గొని ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీపక్, డాక్టర్ పవన్, డాక్టర్ మోహన్, డాక్టర్ విజయ పాల్గొన్నారు.

# ఓర్వకల్లు విమానాశ్రయంలో పైలట్ ట్రైనింగ్ అకాడమి

నంద్యాల.నివాస్ న్యూస్ ప్రతినిధి నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయంలో పైలట్ ట్రైనింగ్ అకాడమికి నిధులు మంజూరు అయినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, పెట్టుబడి విభాగం ఏపీ ఏ డి సి ఎల్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ కి కనెక్ట్ చేసే టాక్సీవేని అందించడంకోసం రూ. 2. 27కోట్లు మంజూరు చేసి పరిపాలనా అనుమతి ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. తాను విన్నవించడంతో కేంద్ర విమానాయశాఖ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్వెస్ట్‌మెంట్ నిధుల నుంచి కేంద్ర ఫౌర విమానాశ్రయం మంత్రి కె. రామ్మోహన్ నాయుడు రాష్ట్రప్రభుత్వం ద్వారానిధులు విడుదల చేశారని ఆమె చెప్పారు.

# భగత్ సింగ్ ఆవిష్కరణ కు ఆర్థికంగా సహకరించి ప్రజానీకానిక ధన్యవాదములు

## ఎం. కిష్టారెడ్డి సి పి ఐ ఎం ఎల్.మాస్ లైన్ రాష్ట్ర నాయకులు

నివాస్ న్యూస్ ప్రతినిధి.




భగత్ సింగ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు మక్తల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహానికి మక్తల్ ప్రజానీకం ఆర్థికంగా హార్థిక సహకరించిన వారందరికీ పిడిఎస్యు, పి వై ఎల్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,, భగత్ సింగ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ. ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు భగత్ సింగ్ విగ్రహ ప్రతిష్టపన కమిటీ ఎం కిష్టారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను రుణ ప్రయాణం కల్పించిన భగత్ సింగ్ లాంటి యువ కిశోరాలను బ్రిటిష్ వాళ్ళు ఉరితీయడం జరిగింది. భగత్ సింగ్ లాంటి వాళ్ళని నేను యువత ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు. నేటి యువత చెడు వ్యసనలను బానిసలూ గా కాకుండా జాతీయ అమరవీరుల స్ఫూర్తిని తీసుకోవాలని అన్ని అన్నారు. నేడు దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల యొక్క సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసి ఒక్కరిమీద ఒక్కరు మాట్లాడుకుంటూ కాలయాపన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని అన్నారు విద్యార్థులు, యువకులు, ప్రజలు ఎప్పటికప్పుడు రాజకీయనాయకులు చేసే తప్పుడు ప్రచారాలను నమ్మకుండా ఉండాలని అన్నారు. నేటి పరిస్థితులలో భగత్ సింగ్ లాంటి యువకిశోరాల త్యాగం ను ఆదర్శం గా తీసుకోవాలని అందులో భాగంగానే మక్తల్ పట్టణ కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం దానికి ప్రజల ఆదరణ చూపడం చూపించడం చాలా సంతోషకరమైన విషయం మక్తల్ లో ఆర్థికంగా హార్థికంగా సహకరించిన వ్యాపారస్థులకి, సానుభూతిపారులకి, ప్రజలకి ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి సలీమ్, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కిరణ్ ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ సింగ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కార్యదర్శి భగవంతు పి డీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్, పి వో డబ్లు జిల్లా అధ్యక్షురాలు శారద, ఏ ఐ యు కే ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, పాతపల్లిమాజీ సర్పంచ్ కృష్ణయ్య, నాయకులు వై. రాజు, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలే వర్షాలు మరీ రెడ్ అలర్ట్ జారీచేసే స్థాయిలోనా

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 6

ఆంధ్రప్రదేశ్, తెటలంగాణ రాష్ట్రాల్లో నేడు వర్షాలు దంచి కొట్టనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. రెడ్ అలర్ట్ జారీ చేసారంటేనే ఏ స్థాయిలో వానలు పడతాయో అర్థంచేసుకోవచ్చు. ఏపి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందంటే వేసవికాలంలో ఓవైపు మండుటెండలు, మరోవైపు దంచికొడుతున్న వానలతో తెలుగు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయమే సుర్రుమంటున్న ఎండలు మధ్యాహ్నానికి తారాస్థాయికి చేరుతున్నాయి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం అయ్యిందంటే చాలు ఒక్కసారిగా వాతావరణం మారిపోతోంది... ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.

ఇవాళ (మే 6, మంగళవారం) కూడా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎండావాన పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మూడ్రోజులు ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వర్షతీవ్రత ఎక్కువగా ఉండే అవకాశమున్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసారు


ఈ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు

తెలంగాణలో ఈ మూడురోజులు (మంగళ, బుధ, గురువారం) వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి , ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి, ఖమ్మం, జనగాం, యాదాద్రి, నల్గొండ, గద్వాల, వనపర్తి, సూర్యాపేట, నారాయణపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించారు.

ఇక రాజధాని హైదరాబాద్ తో పాటు చుట్టుపక్కల రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని ప్రకటించారు. తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని... కొన్ని ప్రాంతాల్లో మాత్రం వర్షం దంచికొడుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

సోమవారం తడిసిముద్దయిన హైదరాబాద్

నిన్న(సోమవారం) హైదరాబాద్ లో వర్షం దంచికొట్టింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములతో కూడిన జోరు వాన కురిసింది. ఉప్పల్ ప్రాంతంలో కూడా ఇలాగే వర్షం కురవడంతో ఐపిఎల్ 2025 లో భాగంగా సన్



రైజర్స్ హైదరాబాద్, డిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ అర్ధాంతరంగా ఆగిపోయింది.

హైదరాబాద్ లో అత్యధికంగా లంగర్ హౌజ్ ప్రాంతంలో 2.8 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. ఇక ఆసిఫ్ నగర్ లో కూడా 2.7 సె.మీ వర్షపాతం నమోదయ్యింది. ఇలా నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురవగా మిగతా ప్రాంతాలు ఈదురుగాలులతో చల్లబడ్డాయి. ఈ మూడ్రోజులు కూడా హైదరాబాద్ లో ఇలాంటి వాతావరణమే ఉంటుందని ప్రకటించారు.

ఏపీకి రెడ్ అలర్ట్

ఆంధ్ర ప్రదేశ్ లో మంగళవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో అయితే కుండపోత వానలు పడే అవకాశాలున్నాయంటూ రెడ్ అలర్ట్ జారీ చేసారు. ఇలా శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖపట్నం, ఎన్టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, అనకాపల్లి, ఉభయ గోదావరి, నెల్లూరు, కర్నూల్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, కృష్ణా జిల్లాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు.

ఇటీవల కురుస్తున్న వర్షాలకు రైతుల ధాన్యం తడిసి ముద్దవుతోంది. ఇలా తడిసిన ధాన్యాన్ని పౌరసరఫరా శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు మంగళవారం సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు.

# రాయితీపై పశువుల దాణా పంపిణీ

నివాస్ న్యూస్ ప్రతినిధి

సంతనూతలపాడు పశు పోషకులకు 50 శాతం రాయితీపై పశువుల దాణాను స్థానిక పశువుల ఆసుపత్రి వద్ద మంగళవారం జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కే బేబీరాణి పంపిణీ చేశారు. ఈ దాణాలో 25 శాతం మాంసకృత్తులు ఉంటాయని ఆమె పశు పోషకులకు వివరించారు. వేసవిలో వీటి ద్వారా పాల దిగుబడి, వెన్న శాతం తగ్గకుండా ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని ఆమె వెల్లడించారు. పశుపోషకులు 80 శాతం రాయితీతో పశువులకు ఆవులకు, ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వ రాయితీ పోను మూడు సంవత్సరాల కాలానికి కేవలం పశు పోషకులు 30 వేల రూపాయలు విలువచేసే పశువుకు 1920 రూపాయలు గాను సబ్సిడీ పోను 288 రూపాయలు మాత్రమే చెల్లించాలని వివరించారు. ఇన్సూరెన్స్ చేయించుకోవడం ద్వారా పశువులు, ఆవులకు, ఎంతో రక్షణ ఉంటుందని ఆమె అన్నారు. దాణాకు ముందుగా పశు పోషకులు తమ గేదెలు, ఆవులకు, 80 శాతం రాయితీతో ప్రభుత్వం కల్పిస్తున్న ఇన్సూరెన్స్‌ను చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా గొర్రెలు, మేకలకు, మూడు సంవత్సరాల కాలపరిమితికి సంబంధించి ప్రభుత్వ రాయితీ పోను 56 రూపాయలు మాత్రమే చెల్లించి బీమాను చేయించాలని జేడీ విజ్ఞప్తి చేశారు. వేసవిలో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పశు పోషకులకు వివరించారు. విపత్తుల వల్ల అకాల వర్షం పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా చెట్ల కింద వారి పశువులను, గొర్రెలు మేకలను నిలపరాదన్నారు. పశువులను మేపునకు తీసుకున్న తదుపరి లవణ మిశ్రమాలను అధికంగా



పెట్టాలన్నారు. ప్రభుత్వం పశుపోషకుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తూ చేయూత నిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద రాయితీపై మినీ గోకులాలు కేటాయించినట్టు ఆమె తెలిపారు. రాయితీపై పశుగ్రాస విత్తనాలు, బీమా సౌకర్యం కల్పిస్తున్నట్టు ఆమె తెలిపారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన పశు పోషకులు 50 కిలోల దాణా 1110 రూపాయలు ఉండగా 50 శాతం రాయితీ పోను 555 రూపాయలు మాత్రమే పశుపోషకులు చెల్లించాలన్నారు. కిలో దాణా 11 రూపాయలకు ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఒక్కొక్క రైతుకు నెలకు 150 కిలోల వంతున మూడు నెలలకు 450 కిలోలు 50 శాతం రాయితీపై నాణ్యమైన సమీకృతమైన దాణాను ఇవ్వనున్నట్టు జిల్లా జెడి డాక్టర్ బేబీ రాణి వెల్లడించారు. జిల్లాకు మొదటి విడత కింద 250 మెట్రిక్ టన్నుల దాణాను ప్రభుత్వం కేటాయించినట్టు ఆమె తెలిపారు. జిల్లాలో ప్రతి మండలానికి 6.5 మెట్రిక్ టన్నుల దాణాను ప్రభుత్వం సరఫరా చేస్తున్నట్టు జిల్లా జేడీ డాక్టర్ బేబీ రాణి వెల్లడించారు.

# సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ ఘన వీడ్కోలు పలికిన జిల్లా యస్.పి జి.కృష్ణకాంత్ ఐపీఎస్

నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 6 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నెల్లూరు జిల్లా పోలీస్ సిబ్బంది నుండి అధికారి వరకు పోలీస్ యూనిఫామ్ వేసుకొని సర్వీస్ చేయడం అనేది గర్వ కారణం

యూనిఫామ్ స్ఫూర్తి తోనే మనం అంతా మండుటెండలో 45 డిగ్రీల సెల్సియస్ ఎండలో ఉదయం నుండి రాత్రి వరకు ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రి బందోబస్త్ లు విజయవంతంగా నిర్వహించడం జరిగింది

మీరంతా 40 సం//లు పైబడి పోలీస్ సర్వీస్ తర్వాత కూడ ఆరోగ్యం గా ఉన్నారు. రిటైర్మెంట్ తర్వాత మీరు సర్వీస్ లో ఆసక్తి ఉండి చేయలేని పనులు ఇప్పుడు చేయండి మీ రిటైర్మెంట్ బెనిఫిట్ అమౌంట్ మరియు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి ఇంత కాలం మీ కోసం పని చేసిన మీ లైఫ్ పార్టనర్ కోసం, తల్లిదండ్రులు కోసం సమయం కేటాయించండి మన భారత దేశ కుటుంబ వ్యవస్థ చాలా గొప్పది. మీ తల్లిదండ్రులతో తరుచూ మాట్లాడుతూ వారి అవసరాలు తీర్చటంతో పాటు, మీ సంతానం వారి అనుభవాలు నుండి జీవిత పాఠాలు నేర్చుకొనే అవకాశం కల్పించండి

సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం

ఎటువంటి అవసరమైన సంప్రదించండి ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తాం

సబ్ ఇన్స్పెక్టర్-1272, కె.వేంకటాద్రి నాయుడు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1792 షేక్ ఖాదర్ వలి, హెడ్ కానిస్టేబుల్-1424 టి .భాస్కర్ ని, డబ్ల్యూ హెచ్ సి -1752 టి దేవసేన శంకరయ్య అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ వై వెంకటేశ్వర్లు హెచ్ సి -2075 కె ప్రసాద్ ను ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు వారి కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో జ్ఞాపికతో మరియు పూలమాలలతో సత్కరించి, వారి సేవలను కొనియాడి, ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా యస్.పి.



సబ్ ఇన్స్పెక్టర్ -1272, కె.వేంకటాద్రి నాయుడు 1982 న విధులలో చేరి, జిల్లాలోని పలు స్టేషన్ లలో విధులు నిర్వహించి ప్రస్తుతం సి సి ఎస్ నందు విధులు నిర్వహిస్తూ, సుమారు 43 సంవత్సరాలు సేవలను అందించారు

అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్-1792 షేక్ ఖాదర్ వలి 1993 న విధులలో చేరి, జిల్లాలోని పలు స్టేషన్ లలో విధులు నిర్వహించి ప్రస్తుతం ఉలవపాడు నందు విధులు నిర్వహిస్తూ, సుమారు 33 సంవత్సరాలు సేవలను అందించారు

హెచ్ సి -1424 టి భాస్కర్ గారు 1989 న విధులలో చేరి, జిల్లాలోని పలు స్టేషన్ లలో విధులు నిర్వహించి ప్రస్తుతం ముత్తుకూరు నందు విధులు నిర్వహిస్తూ, సుమారు 34 సంవత్సరాలు సేవలను అందించారు డబ్ల్యూ హెచ్ సి 1752 టీ దేవసేన 1982 న విధులలో చేరి, జిల్లాలోని పలు స్టేషన్ లలో విధులు నిర్వహించి ప్రస్తుతం నార్త్ ట్రాఫిక్ నందు విధులు నిర్వహిస్తూ, సుమారు 43 సంవత్సరాలు సేవలను అందించారు

ఏ ఆర్ ఎస్ ఐ ఎం శంకరయ్య 1989 న విధులలో చేరి డి ఏ ఆర్ నందు సుమారు 36 సంవత్సరాలు సేవలను అందించారు

ఏ ఎస్ ఐ వై వెంకటేశ్వర్లు 1989 న విధులలో చేరి, జిల్లాలోని పలు స్టేషన్ లలో విధులు నిర్వహించి ప్రస్తుతం బాలాజీ నగర్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ సుమారు 36 సంవత్సరాలు సేవలను అందించారు

హెచ్ సి -2075 కె ప్రసాద్ 1993 న విధులలో చేరి, జిల్లాలోని పలు స్టేషన్ లలో విధులు నిర్వహించి ప్రస్తుతం అనుమసముద్రంపేట స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ, సుమారు 32 సంవత్సరాలు సేవలను అందించారు

పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపండి- అడిషనల్ యస్.పి.(అడ్మిన్)

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న యస్.పి కి ధన్యవాదములు- పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్ ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి. తో పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య ఏ ఓ చంద్రమౌళి ఏ ఆర్ డి ఎస్ పి చంద్రమోహన్ ఎస్ బి 1 సి ఐ వెంకటేశ్వరరావు ఎస్ బి-2 సి ఐ శ్రీనివాసరెడ్డి, ఆర్ ఐ వెల్ఫేర్ రాజారావు ఆర్ ఐ - హెచ్ జి పాల్ రాజ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్, మాజీ అసోయేషన్ అధ్యక్షులు శ్రీహరి, అసోసియేషన్ సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు పదవీ విరమణ పొందుతున్న అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అండర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి : తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి

తిరుపతి :నివాస్ న్యూస్ ప్రతినిధి తిరుపతి రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గత ప్రభుత్వ హయాంలో కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో రూ.12.23 కోట్లతో పట్టణంలోని ప్రధాన ప్రాంతాలయిన హీరో హొండా షోరూం వద్ద ఎల్.సి-107, రైల్వే సి.ఆర్.ఎస్ వద్ద ఉన్న ఎల్.సి-109 అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి అంగీకారం తెలుపుతూ అప్పట్లోనే ఉత్తర్వులు జారీ అయ్యాయి. విధానపరమైన అనుమతులు పూర్తి కావడంతో ఎట్టకేలకు పనులు మొదలయ్యాయి. ఇదిలా ఉండగా తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి సోమవారం పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా చూడాలని రైల్వే ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైల్వే లైన్ కి ఇరువైపులా పట్టణం విస్తరించి ఉండటంతో రైల్వే గేట్ల సమీపంలో వాహన చోదకుల ట్రాఫిక్ కష్టాలు వర్ణనాతీతమనీ ఆయన అన్నారు. అండర్ బ్రిడ్జిల నిర్మాణంతో తిరుపతి ట్రాఫిక్ సమస్యలకు త్వరలో పరిష్కారం లబిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ ఎస్ ఆర్ ఎమ్ వారి అదిత్రీ సేవలు ప్రశంసనీయం.. గ్రామీణ మహిళలకు ఉపాధి మిషనరీ పంపిణీ.

సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి మే 06: గ్రామీణ మహిళల స్వయం ఆర్థిక స్వావలంబన పెంచే దిశగా ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. కష్టాలతో కృంగిపోకుండా మనోధైర్యంతో ఆర్థికంగా ఉన్నతి సాధించాలని ఆయన మహిళలకు పిలుపునిచ్చారు. సఖినేటిపల్లి మండలం మోరి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటుచేసిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ కార్యక్రమానికి ఎంపీ హరీష్, ఎమ్మెల్యే లుముఖ్యఅతిథిలుగా హాజరై ప్రసంగించారు. గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించే దిశగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యం రూ 68 లక్షల విలువైన వివిధ రకాల మిషనరీని పంపిణీ చేయడం ఆనందంగా ఉందని, ఎంపీ ఈ తరహా కార్యక్రమాన్ని అంబేద్కర్ కోనసీమ జిల్లా మొత్తం విస్తరింప చేయాలని, ఇందుకోసం అవసరమైన సి ఎస్ ఆర్ నిధులను ప్రభుత్వపరంగా తామే సమకూరుస్తామని ఎంపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యానికి హామీ ఇచ్చారు. మహిళల కోసం ఉపాధి శిక్షణ కార్యక్రమాలకు తాము సంపూర్ణ సహకారం అందిస్తామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పేర్కొన్నారు రాజోలు నియోజకవర్గంలో 10 లేస్ బిల్డింగులు ఉన్నాయని వాటిని ఉపాధి శిక్షణ కోసం వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మహిళల ఉపాధిని మెరుగుపరిచేందుకు యూనివర్సిటీ రాజోలు నియోజకవర్గం హర్షించిదగ్గ విషయమని ఎమ్మెల్యే అభినందించారు. యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్స్ లర్




డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ కేవలం విద్యాబోధన కే పరిమితం కాకుండా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేపడుతుందన్నారు. యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పారివేందర్, ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణ లు ఈ తరహా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దేవ ప్రసాద్ లను యూనివర్సిటీ యాజమాన్యం సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేసింది. సభా కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎంపీ, ఎమ్మెల్యే లు మోరిలో మిషనరీ పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించారు. అదిత్రి కార్యక్రమం కింద ఎంపికైన 33 గ్రూపులకు రు 68 లక్షల విలువైన మిషనరీని అందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు డాక్టర్ సిద్ధార్థ త్రిపాఠి అనూప్ సింగ్ సూర్యవంశి, ఉదయన్ బక్షి, ఆదిత్రి సభ్యులు స్వాతి, రత్న కిషోర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన తరగతులలో పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన

కాకినాడ నివాస్ న్యూస్ ప్రతినిధి స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయం వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్రమం మంగళవారం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే ఉదయం 8 గంటల నుండి 8:30 గంటల వరకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించడం, 8:30 గంటల నుండి 9:20 గంటల వరకు డి ఆర్ డి ఏ సిబ్బంది ఎం సత్య బాల విద్యార్థిని విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్, మేధాశక్తి పెంచే రకరకాల ఆటలు ఆడించి విద్యార్థుల సృజనాత్మక నైపుణ్యతను పెంచే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు విశ్రాంత ఉపాధ్యాయులు బి సూర్యనారాయణ మాస్టారు విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్, స్టూడెంట్ హ్యాండ్ రైటింగ్ కోర్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. 10:30 గంటల నుండి 11:30 గంటల వరకు విద్యార్థిని విద్యార్థులచే కథలు,



పద్యాలు, పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి ఎల్ ఎన్ ఎస్ వి ప్రసాద్, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి కిషోర్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది ఎస్. రాజు, ఏవీఎస్ నాగేంద్ర కుమార్, టి వీర్రాజు, వి. అరుణ, కె ప్రియదర్శిని స్థానిక పాఠశాలల నుండి 61 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రెడిషనల్ గాళ్ ఐశ్వర్య లక్ష్మి నయా లుక్....



తెలుగు తమిళ మలయాళ పరిశ్రమల్లో వరుస చిత్రాల్లో నటిస్తోంది ఐశ్వర్య లక్ష్మి. నటిగా ఇప్పటికే తనదైన మార్క్ విలక్షణ నటనతో అలరించిన ఈ బ్యూటీ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. ఇటీవలే గ్రేట్ వెటరన్ డైరెక్టర్ మణిరత్నం తెరకెక్కించిన పొన్నియన్ సెల్వన్ -1 (పీఎస్ 1)లో అద్భుత పాత్రతో ఆకట్టుకుంది. కార్తీతో లక్ష్మి రొమాన్స్ ఆకట్టుకుంది.ప్రస్తుతం ఈ భామ మమ్ముట్టి- దుల్కార్ సల్మాన్ లాంటి టాప్ స్టార్లు నటిస్తున్న మలయాళ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు ఐశ్వర్య లక్ష్మి నటించిన తదుపరి చిత్రం కుమారి ఈ శుక్రవారం థియేటర్లలోకి విడుదలై ఆకట్టుకుంది. అలాగే ఐశ్వర్య లక్ష్మి- నవీన్ చంద్ర- కార్తీక్ సుబ్బరాజ్ -చారుకేష్ శేఖర్ వారి తెలుగు చిత్రం అమ్ము ఓ ప్రయోగం. ఇది గృహహింస బాధితురాలి వెతలపై సినిమా. అమెజాన్ ప్రైమ్ వీడియో మొదటి తెలుగు ఒరిజినల్ ఫీచర్ ఫిల్మ్ అయిన అమ్ము తో తెలుగులో అడుగు పెట్టింది.ఐశ్వర్య తన భర్త (నవీన్ చంద్ర) నుండి గృహహింసను ఎదుర్కొంటున్న మహిళగా నటించింది. ఒక పోలీసు నేరస్థుడు అయినప్పుడు అమ్ము ఎక్కడికి వెళుతుంది? అక్టోబర్ 19 నుంచి ఈ సిరీస్ ఓటీటీలో ప్రసారం అవుతోంది. దర్శకనిర్మాత కార్తీక్ సుబ్బరాజ్ ఈ క్రియేటివ్ స్టోరీతో నిర్మాతగా మారారు. ఈ చిత్రానికి అతని అసోసియేట్ చారుకేష్ శేఖర్ దర్శకత్వం వహించారు.ఇక సోషల్ మీడియాల్లోను ఐశ్వర్య లక్ష్మి జోరుగానే ఉంది. అయితే ఇక్కడ ఇతర నాయికలతో పోలిస్తే ఎంతో ట్రెడిషనల్ అవతార్ లతో ఆకట్టుకుంటోంది. తాజాగా ఐషూ ఎంచుకున్న వైట్ అండ్ వైట్ డ్రెస్ దానికి కాంబినేషన్ గా పచ్చలు పొదిగిన ముత్యాల హారంతో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. నటనలో మేటి అని నిరూపిస్తున్న ఈ బ్యూటీ మునుముందు టాలీవుడ్ లో మరింతగా మెరుస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. లెటజ్ వెయిట్ అండ్ సీ..

# మందాకినీపై కేసు వేయాలట..

నటి డిమాండ్ ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. 90లలో హిందీ చిత్రసీమతో పాటు తెలుగు, తమిళ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. సూపర్ స్టార్ కృష్ణ నటించిన చిత్రంలో మందాకిని నటన, గ్లామర్ షోని తెలుగు ప్రజలు అంత తేలిగ్గా మర్చిపోలేరు. గ్లామర్ ఎలివేషన్ కి హద్దులు నిర్ధేశించిన రోజుల్లోనే మందాకిని అందాల ఆరబోతతో యువతరాన్ని వెర్రెత్తించింది. అయితే ఇప్పుడు ఈ నటిని అరెస్ట్ చేయాలని కోరుతోంది మోడ్రన్ డే నటి గెహనా వశిష్ఠ్. ఇటీవల ఓటీటీ షోలో అసభ్యత కారణంగా మహిళా కమీషన్ ఆగ్రహానికి గురైన తన టీమ్ కి మద్ధతుగా నిలుస్తూ గెహనా వశిష్ఠ్ చేసిన కామెంట్లు ఇప్పుడు చర్చగా మారాయి. హౌస్ అరెస్ట్ షో అసభ్యత, అశ్లీల భంగిమల కారణంగా.. హోస్ట్ అజాజ్ ఖాన్, ఉలు యాప్ సీఈవోలకు మహిళా కమీషన్ సమన్లు పంపడంతో ఇది చర్చగా



మారింది. ఈ సందర్భంగా హౌస్ అరెస్ట్ నటి గెహనా వశిష్ఠ్ మాట్లాడుతూ... సినిమాల్లో రెచ్చిపోయి కనిపించే ప్రియాంక చోప్రా, రాధికా ఆప్టే, రణ్ వీర్ సింగ్ లపైనా కేసులు నమోదు చేయాలని, హద్దులు చెరిపేసిన శృంలిగార సన్నివేశాల్లో నటించిన నాటి మేటి నటి మందాకినిపైనా ఆరోపణలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. వారంతా గ్లామర్ షో చేసారు. కానీ వారిపై ఎందుకు మీరంతా ఆరోపించలేదు? అని కూడా నిలదీసారు గెహనా. లక్షలాది మంది ఫాలోవర్స్ ఉన్న వారిని కూడా సమానంగా ట్రీట్ చేయాలి కదా? అని అడిగారు. నీలిచిత్రాలు చూసేవారిపై ఎందుకు చర్యలు తీసుకోరు? డిజిటల్ రంగంలో సెన్సార్ షిప్ ఎందుకు లేదు? అని కూడా ప్రశ్నించారు. హౌస్ అరెస్ట్ ప్రచార వీడియోలో అసభ్యత కారణంగా ఈ వివాదం మొదలైంది. ఈ వివాదంపై నటి గెహనా వశిష్ఠ్ తనదైన శైలిలో స్పందించింది. మేటి కథానాయిక మందాకిని 1980లలో పాపులర్ నటి. దశాబ్ధం పాటు అగ్ర కథానాయికగా కొనసాగింది. కానీ వ్యక్తిగత జీవితంలో గ్యాంగ్ స్టర్ దావూద్ ఇబ్రహీంతో ముడిపెడుతూ కథనాలు రావడంతో కెరీర్ నాశనం అయింది. 2006లో తన 82 వయసులో మందాకిని మరణించారు.

# మన సూపర్ హీరోల్ని చూసి విజిల్స్ వేస్తాను: నాగార్జున


ఒక వ్యక్తి తన పిడికిలిని పైకి ఎత్తితే 20 మంది పడిపోతారు.. అది అసాధారణంగా కనిపిస్తుంది! అని మీరు అనవచ్చు. ఈ సౌత్ సినిమాలన్నీ బాక్సాఫీస్ రికార్డులను సృష్టించాయి. నటీనటులు సాంకేతిక నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కింది. ఆసక్తికరంగా ఈ సినిమాలన్నీ మాతృభాషలో కంటే హిందీ బెల్ట్ లో భారీ వసూళ్లను సాధించాయి. తాజాగా వేవ్స్ 2025 సమ్మిట్ లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. తాను థియేటర్లలో ఇలాంటి సినిమాలు, పాత్రలను చూసేందుకు ఇష్టపడతానని అన్నారు. సినిమాలు రెండూ తెలుగులో కంటే ఉత్తరాదిలో ఎక్కువ డబ్బు సంపాదించాయి. పుష్ప లాంటి కథలను మనం ఇంతకు ముందు తెలుగులో



చూశాము. కానీ పుష్ప సినిమాలో లార్జర్ దేన్ లైఫ్ హీరో కనిపించాడు. ఉత్తరాదిలో - బీహార్, యుపి, పంజాబ్ ప్రజలు పుష్పరాజ్ .. కెజిఎఫ్ రాకీభాయ్ .. బాహుబలి వంటి లార్జర్ దేన్ లైఫ్ హీరోలను చూడాలనుకున్నారు. భారతీయ ప్రజలు ఒత్తిళ్లను అధిగమించేందుకు సినిమా తెరలపై మాయాజాలాన్ని చూడాలనుకుంటున్నారు. లార్జర్ దేన్ లైఫ్ పాత్రలతో పాటు మంచి కథను జోడించి సినిమాలు తీస్తే బాక్సాఫీస్ వద్ద విజయాలు సాధించడం సాధ్యమేనని నాగ్ అన్నారు.

**నివాస్ న్యూస్ సినిమా**

# రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్ట్యూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.